
Postal Licence No: VJ/220/2023-25




# నేటి పత్రిక ప్రజా వార్త

NETI PATRIKA PRAJA VARTHA

తెలుగు వారపత్రిక



TELUGU ONLINE DIGITAL NEWS PORTAL & ONLINE CHANEL

Prajavatha-Online Telugu News

http://www.prajavartha.com

వీక్షించండి .. చదవండి... చెప్పండి...


విజయవాడ | తేదీ: 1 - 7 ఫిబ్రవరి 2024 | ఎడిటర్ : కొండూరి శ్రీనివాసరావు | సంపుటి : 2 | సంచిక : 83 | పేజీలు : 4, వెల: రూ.5

## ఎల్‌కే అద్వానీని భారతరత్నతో సత్కరించడంపై ప్రముఖుల అభినందనలు

**న్యూఢిల్లీ, నేటి పత్రిక ప్రజావార్త :**

లాల్ కృష్ణ అద్వానీకి ఎట్టకేలకు భారతరత్న లభించింది. ప్రధాని నరేంద్ర మోదీ తన గురు రుణాన్ని ఈ విధంగా చెల్లించారు. అద్వానీకి భారతరత్న ప్రకటించడం పట్ల దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. భారతీయ జనతా పార్టీ కురువృద్ధుడు మురళీ మనోహర్ జోషి శనివారం ఢిల్లీలోని ఆయన నివాసంలో కలిశారు. భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను అందుకున్నందుకు అభినందనలు తెలిపారు.

భారత జనతా పార్టీ సహా వ్యవస్థాపకులు లాల్ కృష్ణ అద్వానీకి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వనున్నారు. ఈ విషయాన్ని స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ ఫిబ్రవరి 3న వెల్లడించారు. బీజేపీని అట్టడుగు స్థాయి నుంచి అధికార పీఠం ఎక్కించడంలో కీలక పాత్ర పోషించిన నాయకుడు అద్వానీ. ఆయన చరిష్మా వల్లనే 1989 లోక్‌సభ ఎన్నికల్లో రెండు సీట్లు గెలుచుకున్న బీజేపీ 85 సీట్లు గెలుచుకుంది. దీంతో లాల్ కృష్ణ అద్వానీకి ఎట్టకేలకు భారతరత్న లభించింది. ప్రధాని నరేంద్ర మోదీ తన గురు రుణాన్ని ఈ విధంగా చెల్లించారు. అద్వానీకి భారతరత్న ప్రకటించడం పట్ల దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

ఈక్రమంలోనే లాల్ కృష్ణ అద్వానీని భారతీయ జనతా పార్టీ కురువృద్ధుడు మురళీ మనోహర్ జోషి శనివారం సాయంత్రం ఢిల్లీలోని ఆయన నివాసంలో కలిశారు. భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను అందుకున్నందుకు అభినందనలు తెలిపారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, నానాజీ దేశ్‌ముఖ్, ఎల్‌కె అద్వానీలతో కలిసి పనిచేయడం తన గొప్ప అదృష్టమని మురళీ మనోహర్ జోషి పేర్కొన్నారు. లాల్‌కృష్ణ అద్వానీని భారతరత్నతో సత్కరించడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు మనోహర్ జోషి. భారతరత్న అటల్‌జీ, భారతరత్న నానాజీ దేశ్‌ముఖ్, భారతరత్న అద్వానీజీలతో 60 ఏళ్లకు పైగా పనిచేసే అవకాశం రావడం అదృష్టం అని మురళీ మనోహర్ జోషి అన్నారు.

'భారతరత్న'ను అత్యంత వినమ్రతతో స్వీకరిస్తున్నట్లు బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వానీ ఒక ప్రకటనలో తెలిపారు. "అత్యంత వినయం, కృతజ్ఞతతో 'భారతరత్న'ను అంగీకరిస్తున్నాను. ఇది ఒక వ్యక్తిగా నాకు దక్కిన గౌరవం మాత్రమే కాదు, నా జీవితాంతం నా శక్తి మేరకు సేవ చేయడానికి నేను ప్రయత్నించిన ఆదర్శాలకు, సూత్రాలకు గౌరవం' అని అద్వానీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇతర నేతలు ఎలా స్పందించారు

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అద్వానీకి శుభాకాంక్షలు తెలుపుతూ మోదీ ప్రకటనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రకటన దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తల్లో ఆనందాన్ని నింపిందని నడ్డా అన్నారు. అద్వానీకి భారతరత్న ప్రదానం చేసినందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి డోయెన్ తన పార్లమెంటరీ, పరిపాలనా సామర్థ్యాల ద్వారా దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేశారని అన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా అద్వానీ అభినందించారు, అతను అందరికీ స్ఫూర్తిగా నిలిచాడని కొనియాడారు.

అలాగే ఆప్ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అద్వానీకి తన శుభాకాంక్షలు తెలియజేసారు. ఆయన దీర్ఘాయువు కోసం ప్రార్థించారు. దేశాభివృద్ధికి అద్వానీ అమూల్యమైన కృషి చేశారని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శరద్ పవార్ అన్నారు. "భారత మాజీ ఉప ప్రధానమంత్రి మరియు సీనియర్ నాయకుడు, ఎల్‌కే అద్వానీకి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించడం ఆనందంగా ఉంది. దేశ అభివృద్ధికి ఆయన విలువైన కృషి చేశారు. హృదయపూర్వక అభినందనలు" అని పవార్ సోషల్ మీడియా వేదిక ట్విట్టర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీకి బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ అభినందనలు తెలిపారు. టెలిఫోన్‌లో అతనికి అభినందనలు తెలియజేసారు. వాజ్‌పేయి ప్రభుత్వంలో ఆయన కింద పనిచేసే అవకాశం నాకు లభించిందని ఆయన పేర్కొన్నారు. ఎప్పుడూ అద్వానీ అభిమానాన్ని పొందుతాను, ఆయన నుండి చాలా విషయాలు నేర్చుకునే అవకాశం కూడా పొందాను అంటూ వెల్లడించారు నితీష్ కుమార్. ఆద్వానీకి రాజస్థాన్ సీఎం అభినందనలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, శర్మ ట్విట్టర్ 'ఎక్స్' లో ఇలా రాశారు, భారత ప్రజాస్వాం అద్భుతమైన సంప్రదాయాలకు బలమైన కండక్టర్, బిజెపి కుటుంబానికి బలమైన మూలస్తంభం, తీవ్రమైన జాతీయవాది, ప్రముఖ ప్రజా నాయకుడు, మాజీ ఉప ప్రధాని ఎల్‌కె అద్వానీ, "భారతరత్న"తో సత్కరించినందుకు శుభాకాంక్షలు తెలిపారు.

## 10 రోజుల్లో బాలరాముడి ఆదాయం ఎంతో తెలుసా ??

**ఆన్‌లైన్ డెస్క్, నేటి పత్రిక ప్రజావార్త :**



అయోధ్యలో రామాలయం నిర్మాణం.. బాలారాముని ప్రతిష్ఠతో.. హిందూ ప్రపంచం ఆనందానికి అవధుల్లేవు. బాలరాముని కళ్లారా దర్శించుకుని తరించాలని భక్తులు పెద్ద సంఖ్యలో అయోధ్యకు తరలి వెళ్తున్నారు. ఆలయం మరింత సుందరంగా అభివృద్ధి చెందాలని విరివిగా విరాళాలు, కానుకలు అందచేస్తున్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మాధ్యమాలలో భక్తులనుంచి నూతన రామాలయానికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. జనవరి 23 నుంచి సామాన్య భక్తులను రామాలయ సందర్శనకు అనుమతించినది మొదలు భక్తులు పెద్దసంఖ్యలో బారులు తీరుతున్నారు.

అయోధ్యలో రామాలయం నిర్మాణం.. బాలారాముని ప్రతిష్ఠతో.. హిందూ ప్రపంచం ఆనందానికి అవధుల్లేవు. బాలరాముని కళ్లారా దర్శించుకుని తరించాలని భక్తులు పెద్ద సంఖ్యలో అయోధ్యకు తరలి వెళ్తున్నారు. ఆలయం మరింత సుందరంగా అభివృద్ధి చెందాలని విరివిగా విరాళాలు, కానుకలు అందచేస్తున్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మాధ్యమాలలో భక్తులనుంచి నూతన రామాలయానికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. జనవరి 23 నుంచి సామాన్య భక్తులను రామాలయ సందర్శనకు అనుమతించినది మొదలు భక్తులు పెద్దసంఖ్యలో బారులు తీరుతున్నారు. గడచిన పది రోజుల్లో బాలరామునికి దాదాపు 12 కోట్ల మేరకు విరాళాలు అందాయి. జనవరి 22న రామ్‌లల్లాకు పట్టాభిషేకం జరిగిన రోజున వేడుకకు హాజరైన ఎనిమిది వేల మంది అతిథులు భారీగా విరాళాలు సమర్పించారు. జనవరి 22 ఒక్క రోజే రామ్ లల్లాకు 3 కోట్ల 17 లక్షల రూపాయిల విరాళాలు అందాయి.

## 3 గంటల పాటు బాబు, పవన్ భేటీ.. కొలిక్కి వచ్చిన సీట్ల సర్దుబాటు

**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**

సీట్ల సర్దుబాటుపై తెలుగుదేశం అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సమావేశం ముగిసింది. సీట్ల సర్దుబాటుపై ఈ భేటీలో దాదాపు స్పష్టత వచ్చినట్టు సమాచారం. ఇరు పార్టీల నేతలకు నచ్చజెప్పాక మంచి రోజు చూసుకుని స్థానాలను ప్రకటించే యోచనలో చంద్రబాబు, పవన్ ఉన్నట్టు తెలుస్తోంది. ఏపీ ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేయాలని నిర్ణయానికి వచ్చిన టీడీపీ, జనసేనలు.. అభ్యర్థుల ఎంపికపై దృష్టిపెట్టాయి. ఈ నేపథ్యంలో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో రెండు పార్టీల అధినేతలు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. సీట్ల సర్దుబాటుపై ఈ భేటీలో ఇరుపార్టీలు..దాదాపు స్పష్టతకు వచ్చాయి. ఇప్పటికే మూడుసార్లు సమావేశమైన చంద్రబాబు, పవన్ కల్యాణ్.. ఉమ్మడి మేనిఫెస్టో, సీట్ల సర్దుబాటుపై విడతలవారీగా చర్చించారు.



ఇక నాలుగు రోజులుగా హైదరాబాద్‌లోనే మకాం వేసిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్.. ఆయా పార్టీల అభ్యర్థుల ఎంపికపై విడివిడిగా కసరత్తు చేశారు. తాజాగా ఉండవల్లిలో భేటీ అయిన ఇద్దరు అధినేతలు..కీలక అంశాలపై చర్చించారు. జనసేన పోటీ చేసే స్థానాల్లో టీడీపీ ఆశావహులకు..టీడీపీ పోటీ చేసే స్థానాల్లో జనసేన ఆశావహులకు ఇరు పార్టీల అధినేతలు సర్ది చెప్పనున్నారు.

మండపేట, అరకు స్థానాల్లో పోటీ చేస్తామని ఇప్పటికే స్పష్టత నిచ్చిన చంద్రబాబు.. ఆయా స్థానాల్లో టీడీపీ అభ్యర్థులను కూడా ప్రకటించారు. దానికి పోటీగా..రాజానగరం, రాజోలు స్థానాల్లో జనసేన పోటీ చేస్తుందని ప్రకటించారు పవన్ కల్యాణ్. దీంతో మిగిలిన సీట్లపై స్పష్టత రావాల్సి ఉంది. కొందరు నేతలు త్యాగాలకు సిద్ధం కావాలని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా నేతలకు ఇప్పటికే చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. పొత్తులో సీటు సర్దుబాటు కాని నేతలకు..పార్టీ, ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే సిట్టింగ్ స్థానాల్లో ప్రస్తుత ఎమ్మెల్యేలకే అవకాశం కల్పిస్తామని ప్రకటించారు. దీంతో పట్టు, విడుపులకు సిద్ధంగా ఉన్నట్టు సిగ్నల్ ఇచ్చారు చంద్రబాబు.

అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వరుస జాబితాలు ప్రకటిస్తుండటంతో టీడీపీ-జనసేన నేతలపై ఒత్తిడి పెరుగుతోంది. మరోవైపు సీట్ల సర్దుబాటుపై అధికారిక ప్రకటన ఎప్పుడెప్పుడా అని ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే బీజేపీతో పొత్తు అంశం ఎటూ తేలకపోవడం వల్లే సీట్ల ప్రకటన ఆలస్యం అవుతున్నట్టు తెలుస్తోంది. తాను ఇప్పటికీ ఎన్డీఏలోనే ఉన్నానని పవన్ కల్యాణ్ చెబుతుండగా. .అటు బీజేపీ కూడా జనసేన తమ భాగస్వామ్య పార్టీ అని బీజేపీ చెబుతోంది. కానీ టీడీపీతో కలిసి పోటీ చేసే అంశంపై మాత్రం..బీజేపీ స్పష్టత నివ్వడం లేదు. ఒకవేళ బీజేపీ ఒంటరిపోరుకు దిగితే ఏం చేయాలన్నదానిపై కూడా టీడీపీ, జనసేన అధినేతలు చర్చించినట్టు తెలుస్తోంది.

## సార్వత్రిక ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**

రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను పటిష్టంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన మీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికల సంసిద్ధత, ఓటర్ల జాబితా నవీకరణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు ప్రకటన, నోటిఫికేషన్ జారీకి ఎక్కువ సమయం లేదని ఈ లోపే ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబందించిన తాజా మార్గదర్శకాలను ఇప్పటికే అన్ని జిల్లాలకు పంపించడం జరిగిందని, వాటిపై జిల్లా ఎన్నికల అధికారులు సమగ్ర అవగాహను పెంపొందించుకుని తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల వారీగా ఉన్న సమస్యాత్మమైన పోలింగ్ స్టేషన్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సునిశితమైన, సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లలతో పాటు 1,200 మంది ఓటర్ల పైబడిన ఉన్న పోలింగ్ స్టేషన్లకు తప్పని సరిగా వెబ్ టెలీకాస్టింగ్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఈ వెబ్ కాస్టింగ్‌కు సంబందించి తాత్కాలిక నివేదిను తమకు వెంటనే పంపాలన్నారు. ప్రతి జిల్లాలోనూ కనీసం 50 శాతం పోలింగ్ స్టేషన్లు వెబ్ టెలీకాస్టింగ్‌లో కవర్ అవ్వాలని, ఈ వెబ్ టెలీ కాస్టింగ్ అనేది పోలింగ్ స్టేషన్ కే పరిమితం కాకుండా చుట్టు ప్రక్కల పరిసరాలను కూడా కవర్ అయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రాంతాల వారీగా వల్నరబుల్ పోలింగ్ స్టేషన్లో మ్యాపింగ్ పనులను కూడా సత్వరమే పూర్తి చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు, కనీస మౌలిక వసతుల కల్పన పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. దివ్యాంగులు, వయో వృద్దులైన ఓటర్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వీరికి అవసరమైన ర్యాంపుల నిర్మాణ పనులు ఈ నెల 5 వ తేదీ కల్లా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగులనే తప్పని సరిగా నియమించాలని, మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణా కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రతి జిల్లాకు సంబందించిన జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక ముసాయిదా ప్రతిని వచ్చే సోమవారాని కల్లా తమ కార్యాలయానికి పంపాలని సూచించారు. ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీల సమన్వయంతో అక్రమ నగదు, లిక్కరు ఇతర సామాగ్రి రవాణాపై ప్రత్యేక దృష్టి ఉంచాలని, కేవలం రాష్ట్ర సరిహద్దుల్లోనే కాకుండా జిల్లాల్లో జరుగుచున్న అక్రమ కార్యకపాలపై నిఘా ఉంచాలన్నారు. ఇందుకు సంబందించిన నివేదికలను తమకు సకాలంలో పంపాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో పాటు అదనపు సీఈవో పి. కోటేశ్వరరావు, ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, డిప్యూటీ సీఈవో లు ఎస్.మల్లిబాబు, కే. విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## ఏపీలో 36.68 లక్షల కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు




**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**

రాష్ట్రంలో గృహ, వాణిజ్య, పారిశ్రామిక విద్యుత్ కనెక్షన్లకు రెండు దశల్లో 36.68 లక్షల స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయనున్నట్లు డిస్కంలు వెల్లడించాయి. ఎస్పీడీసీఎల్ పరిధిలో 12.08 లక్షలు, పీసీడీసీఎల్ పరిధిలో 15.78 లక్షలు, ఈపీడీసీఎల్ పరిధిలో 8.82 లక్షల కనెక్షన్లకు (సింగిల్, త్రీ ఫేజ్) స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపింది. మొదటి దశలో 24.31 లక్షల మీటర్లు బిగించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## సంక్షేమం, సమానత్వం లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం అడుగులు

అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :

ఏపి ప్రభుత్వం సంక్షేమం, సమానత్వం లక్ష్యంగా వేగంగా అడుగులు వేస్తుందని గవర్నర్ నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. భవిష్యత్ తరాల కోసం ప్రభుత్వానికి ప్రతీ ఒక్కరి మద్దతు అవసరం అని ఆకాంక్షించారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమా వేశాల ప్రారంభం వేళ గవర్నర్ ప్రసంగించారు. రాష్ట్రంలో ఈ అయిదేళ్ల కాలంలో సాధించిన పురోగతి అమలు చేసిన సంక్షేమాన్ని వివరించారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గవర్నర్ నజీర్ అహ్మద్ ఏపీలో వైసీపీ ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సంక్షేమానికి తీసుకున్న చర్యలను విశ్లేషించారు. మానవాభివృద్ధి సూచిక ప్రమాణాలను పెంచేందుకు నవరత్నాలు ప్రారంభించిందని చెప్పారు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారని అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు అభినందనీయం అని ప్రశంసించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇది పేదల ప్రభుత్వమ న్నారు. ప్రజల జీవన ప్రమాణాల మెరుగయ్యేందుకు కృషి చేస్తున్నారని చెప్పుకొచ్చారు. విద్యారంగంపై రూ. 73,417 కోట్లు ఖర్చు చేశారని చెప్పిన గవర్నర్ ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా బోధనను అందిస్తున్నారని వివరించారు. సంక్షేమానికి ప్రాధాన్యత విదేశాల్లో చదువుకునే విద్యార్థుల కోసం విదేశీ విద్యాదీవెన పథకం అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రపంచ స్థాయి యూనివర్సిటీల్లో చదివే విద్యార్థులను గుర్తించి రూ. రూ. 1.25 కోట్లు వరకు మొత్తం ఫీజులు రీయింబర్స్ చేస్తున్నారన్నారు. 1 నుంచి 10 తరగతి వరకు జగనన్న గోరుముద్ద అమలు ద్వారా పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నారన్నారు. ఇప్పటి వరకూ గోరుముద్దకు రూ.4,417 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. జగనన్న విద్యాకానుక కోసం ఇప్పటివరకూ రూ.3,367 కోట్లు ఖర్చు చేశారని వివరించారు. నాడు- నేడు ద్వారా పాఠశాలలు, ప్రభుత్వ ఆస్పత్రుల రూపురేఖలు మారుతున్నాయని గవర్నర్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 12 మంది పారా మెడికల్ సిబ్బందిని నియమించారని చెప్పారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారని గవర్నర్ వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ ప్రభుత్వం నిలబెట్టుకొనేందుకు పని చేసిందని వివరించారు. రైతు భరోసా కింద 33,300 కోట్లు పంపిణీ చేసారని చెప్పారు. వైఎస్సార్ ఆసరా ద్వారా మహిళా 78.84 లక్షల మహిళలకు నాలుగేళ్లలో రూ.25,571 కోట్లు అందజేసినట్లు వెల్లడించారు. సముద్ర తీర ప్రాంతంలో ఓడరేవులు, పారిశ్రామిక కారిడార్లు ఏర్పాటు అవుతున్నాయని వివరించారు. ఉద్దానంలో మంచినీటి సరఫరా, కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు ప్రశంసనీయమని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.



## ఇక వీఐపీ బ్రేక్ దర్శన టిక్కెట్లు ఆన్‌లైన్‌లోనే...

**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**

వీఐపీ బ్రేక్ దర్శన టికెట్ల కోసం ఇంతకుముందు తిరుమల శ్రీవారి భక్తులు నానా అగచాట్లు పడేవారు. గతంలో వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లను జారీ చేసేందుకు తొలుత భక్తుల వివరాలను నమోదు చేసుకుని రసీదు ఇచ్చేవారు. ఆ తర్వాత 'ఎంబీసీ 34' కౌంటర్ వద్ద గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడి.. నగదు లేదా యూపీఐ, కార్డ్ ద్వారా చెల్లించి భక్తులు టికెట్‌ను పొందేవారు. ఈక్రమంలో భక్తుల ఎంతో సమయం వేస్ట్ అయ్యేది. ఇకపై ఇంత వెయిటింగ్ అక్కర్లేదు. ఎందుకంటే.. తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లు ఇకపై ఆన్‌లైన్‌లోనూ లభించనున్నాయి.

**ఇలా పొందాలి...**

సిఫార్సు లేఖలు అందజేసిన భక్తుల మొబైల్‌కు ఓ లింక్‌తో కూడిన మెసేజ్‌ను పంపుతారు. భక్తులు ఆ లింకు క్లిక్ చేస్తే పేమెంట్ ఆప్షన్ వస్తుంది. అక్కడ ఆన్‌లైన్‌లో నగదు చెల్లిస్తే వెంటనే టికెట్ డౌన్‌లోడ్ అవుతుంది. వీఐపీ బ్రేక్ దర్శన టికెట్ల జారీ కోసం గత మూడు రోజులుగా టీటీడీ ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలుచేస్తోంది. భక్తుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకొన్న తర్వాత పూర్తిస్థాయిలో ఈ పద్ధతిని అమల్లోకి తేనున్నారు. ఇప్పటికే ఆర్జిత సేవలకు కరెంట్ బుకింగ్ లక్కీడిప్‌లో టికెట్ పొందిన భక్తులు ఎస్ఎంఎస్ పేలింక్ ద్వారా నగదు చెల్లించి దర్శన టికెట్‌ను పొందుతున్నారు. ఇదే విధానాన్ని వీఐపీ బ్రేక్ దర్శనానికి ప్రయోగాత్మకంగా అమలుచేస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

## తెలంగాణలో వైఎస్ షర్మిల నమ్మించి మోసం చేసింది : తమ్మలి బాలరాజు



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలంగాణ ప్రజలను, వైఎస్ అభిమానులను నమ్మించి మోసం చేయటమే కాకుండా నమ్మి నడిచిన తమ లాంటి వారిని ఆర్థికంగా కూడా నష్టపోయామని తెలంగాణాకు చెందిన కొండగల్ ఇన్‌ఛార్జి, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ తమ్మలి బాలరాజు ఆరోపించారు. ఆదివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ హయాంలో పేద, బడుగు వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉండేవారని ఆయన మరణం అనంతరం శూన్యంగా మారి పేద ప్రజలు అనేక రకాలుగా నష్టపోతూ అనేక ఇబ్బందులు పడుతున్నారని అటువంటి సమయంలో వైఎస్ షర్మిల తాను వైఎస్ కూతురిని ఆయన లేని లోటు తీర్చి ప్రజలకు అండగా ఉంటానని పార్టీ పెట్టడంతో తాము కుడా పార్టీలో చేరటం జరిగిందన్నారు. పార్టీ అభివృద్ధి కోసం అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించటంతో పాటు ఆర్థికంగా కూడా తాము తోడ్పాటు అందించి పార్టీ ఎదుగుదలకు కృషి చేశామన్నారు. తెలంగాణ ఎన్నికల ముందు కూడా 3 లక్షలు పార్టీకి ఫండ్ ఇచ్చాను అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేయడానికి వచ్చిందన్నారు. షర్మిల రాజకీయం కాదు వ్యాపారం చేస్తుందన్నారు. ఆమె ఎక్కడైనా అంబేద్కర్‌కి ఒక్క దండ కూడా వేయలేదు. సొంత అన్నకే రాఖీ కట్ట లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. షర్మిల పార్టీ పెట్టాక 60 మంది చనిపోయారు. ఒక్కరికి కూడా న్యాయం చేయలేదన్నారు. తమ నియోజకవర్గంలో 15 లక్షలు ఖర్చు పెట్టి షర్మిలకి స్వాగతం పలికింది. ఏపిలో పర్యటిస్తున్న షర్మిల ఎక్కడైన రాజశేఖర్‌రెడ్డి ఫోటో పెట్టిందా అని ప్రశ్నించారు. అవసరమైతే లోకేష్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫోటోలు పెట్టుకొంటుంది కానీ వైఎస్ ఫోటో మాత్ర పెట్టడానికి మనస్సు రావటం లేదన్నారు. ఆనాడు కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని ఓడిపోవాలని కోరింది. మరొక చోట కాంగ్రెస్ వాళ్ళకు మద్దతు ఇవ్వాలని సూచిందన్నారు. ఆనాడు షర్మిలతో వెళ్తామని సజ్జలని అడిగితే వెళ్ళమని చెప్పారు. అందుకే తాము వెళ్ళామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పర్మిల ఎక్కడ నుంచి పోటీ చేస్తే అక్కడ తాము పోటీ చేస్తాం. మాకు పార్టీతో సంబంధం లేదు అఖరుకు వైసీపీ నుండి పోటీ చేసిన పోటీ చేస్తాం అన్నారు. వికరాబాద్ పార్టీ నాయకురాలు ఇ.సుధారాణి మాట్లాడుతూ పార్టీ కోసం అప్పులు చేసి నష్టపోయాం అన్నారు. తెలంగాణ కోసం పనిచేస్తా అని చెప్పింది. ఈ రోజు తాము ఏపికి వచ్చింది తమలాగ ఇక్కడ ప్రజలు నష్టపోకూడదని ఉద్దేశంతో వొచ్చామన్నారు.

## నగరంలో ఘనంగా చిత్రలేఖనం పోటీలు



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో యంగ్ ఇండియన్స్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ, శిరీష క్లినిక్ ప్రోత్సాహంతో కళనీ, కళా సంస్కృతిని పెంపొందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో విజయవాడకి చెందిన ప్రముఖ సీనియర్ చిత్రకారులు, చిత్రకళా తపస్వి, స్వర్గీయ వేముల కామేశ్వరరావు శత వసంతాల వేడుక సందర్భంగా నిర్వహించిన చిత్రకళా ప్రదర్శనను యువజన సంక్షేమశాఖ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యు.శ్రీనివాసరావు లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేముల కామేశ్వరరావు కుటుంబ సభ్యులను ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ సంస్థ ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో దాదాపు 40 విద్యాసంస్థల నుంచి 600 పైగా చిన్నారులు పాల్గొన్నారు. బహుమతి ప్రదానోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భారతీయ భారతి ఫైన్ ఆర్ట్ స్కూల్ చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. యంగ్ ఇండియన్స్ సంస్థ అమరావతి ఛైర్ యువ బాలకృష్ణ చిట్టినేని, మనీషా డెంటల్ కేర్ డాక్టర్ సమీర, ఇన్నర్ వీల్ క్లబ్ మిడ్ టౌన్ సెక్రటరీ సరస్వతి, మిసెస్ ఐకానిక్ మోడల్ 2023 గీత, అవేరా ఎలక్ట్రానిక్ సంస్థ కో ఫౌండర్ చాందినీ చందన వేముల కామేశ్వరరావు మనుమరాలు కుమారి సాయి ప్రజ్ఞ ముఖ్య అతిథులుగా విచ్చేసి చిత్రకళా పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రసంశా పత్రాలు జ్ఞాపికలు అందజేసారు. ఈ కార్యక్రమాన్ని ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ అధ్యక్షుడు సునీల్‌కుమార్ అనుమకొండ, ఉపాధ్యక్షుడు గిరిధర్ అరసవల్లి, జనరల్ సెక్రటరీ స్ఫూర్తి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎస్.పి.మల్లిక్, ఉమెన్ వింగ్ ఇన్చార్జి సంధ్యారాణి, జాషువా సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి గుండు నారాయణరావు పర్యవేక్షించగా వర్కింగ్ కమిటీ మెంబెర్స్ చిత్రం సుధీర్, స్వాతి పూర్ణిమ, సౌజన్య శ్రావణ్‌కుమార్, ప్రియాంక, చంద్రికలతో పాటు పలువురు సీనియర్ చిత్రకారుల యువ చిత్రకారులు, కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాపులకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలి



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

కాపులకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని కాపునాడు నాయకులు బేతు రామ్మోహన్‌రావు, గిద్దా శ్రీనివాస్ నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కాపునాడు, కాపు ఐక్యవేదిక, కాపు జేఏసీ సమావేశంలో బేతు రామ్మోహన్ రావు, గిద్దా శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా కాపులను ఓట్ బ్యాంకింగ్ గా మాత్రమే వాడుకుంటున్నారని, కాపులను రాజాధికారానికి దూరం చేస్తున్నారని, రెండు వర్గాల రాష్ట్రాన్ని పరిపాలన చేస్తున్న కాపులకు తీరని ద్రోహం చేస్తున్నారన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికలలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో కాపులకు ఎక్కువ సీట్లు కేటాయించాలన్నారు. గత ప్రభుత్వంలో కాపు కార్పొరేషన్ ద్వారా సంక్షేమ అభివృద్ధి పథకాలను ఇచ్చి కాపులను ఆర్థికంగా ఆదుకుంటే, వైసిపి ప్రభుత్వం కాపు కార్పొరేషన్ నిర్వీర్యం చేసి, రిజర్వేషన్ లేకుండా అన్యాయం చేసిందని ఆరోపించారు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఎద్దేవా చేశారు. కాపునాడు రాష్ట్ర మహిళా కన్వీనర్ సిరిశాల శోభారాణి, స్టీరింగ్ కమిటీ సభ్యులు సోమరోతు వీరశేఖరరావు, తదితర వక్తలు మాట్లాడుతూ కాపుల జనాభా దామాషా ప్రకారం సీట్లు లేకుండా రెండు కులాల వారు కాపులకు ద్రోహం చేశారని, బీసీలకు నష్టం లేకుండా రిజర్వేషన్ కల్పించాలన్నారు. మహిళలకు ఎక్కువగా సీట్లు కేటాయించి మహిళలను కూడా అన్ని రాజకీయాల పార్టీలలో ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో కాపులు అందరూ పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిని చేయాలని దానికి మహిళలు పూర్తిస్థాయిలో పవన్‌కు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువ కాపునాడు రాష్ట్ర నాయకుడు వంగ ఆంజనేయులు, ఉద్యోగ సంఘాల నాయకుడు రావి శ్రీనివాస్, కాపు నాయకులు పంచారి, రంగారావు, కాకిలేటి హరినాథ్, మీడియా కో ఆర్డినేటర్ కొప్పుశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో దళిత బహుజన రాజకీయ కార్యాచరణపై రాష్ట్ర సదస్సు



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

దళిత బహుజన ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్యరావు అధ్యక్షతన రాజకీయ కార్యవరణపై రాష్ట్రస్థాయి సరస్సు నిర్వహించారు. దేశంలో రాష్ట్రంలో మతతత్వ, కులతత్వ పార్టీలు రాజ్యాంగ స్పూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నాయని రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీలను ఓడించే విధంగా విస్తృత ప్రచారం చేయాలని దళిత బహుజన రాజకీయ కార్యచరణ సదస్సులో తీర్మాణం చేశారు. గురువారం గాంధీనగర్లోని ప్రెస్ లో ఈ సందర్భంగా దక్షిత బహుజన ఫ్రంట్ జాతీయ జాతీయ అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్ మాట్లాడుతూ బి.జే.పి రాజ్యాంగ వ్యతిరేక పాలన కొనసాగిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలకు తూట్లు. అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రతిపక్ష సైతం పార్లమెంట్ బి.జే.పి అడగకుండానే తమ పూర్తిస్థాయిలో మద్దతు తెలిపారని దాంతో రాష్ట్రంలో ఆ పార్టీకి అధికారం లేకపోయినా ప్రధాన పార్టీగా మారిందని దాంతో రాష్ట్రం పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలనలో దళితులు, గిరిజనులు, బహుజనులు, మైనార్టీలు తీవ్రంగా అన్యాయానికి గురికాబడ్డారన్నారు. బిజెపితో కలసి పనిచేసే రాష్ట్రంలోని పార్టీలకు వ్యతిరేకంగా పనిచేసి రాజ్యాంగ రక్షణ, ప్రజాస్వామిక పరిరక్షణకు సంఘటితం చేసేందుకు ఈనం 12 విజయవాడలో పౌరసంఘాలతో ఒక సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఇండియా కూటమితో కలసి పని చేయాలని తీర్మాణ చేశాడు.

జాతీయప్రధాన కార్యదర్శి మేళం భాగ్యరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ సంక్షేమ పథకాలను రద్దు చేశారన్నారు. సబ్ ప్లాన్ నిధులును ఇతర పథకాలకు మళ్లించి దళితులకు అమలు చేస్తున్న 27 పథకాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం దుర్మార్గమైన పరిపాలనతో వెనకబడిన వర్గాలకు సంక్షేమ పథకాల పేరుతో మరమరాలు పంచి పెడుతున్నారని మండి పడ్డారు. రాజ్యాంగబద్ధంగా దళితులకు చేస్తున్న పథకాలను రద్దు చేశారన్నారు. వైసీపీ పాలనలో దళితులపై దాడులు పెరిగిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నడూ లేనన్ని దాడులు జగన్ పాలనలో జరిగాయన్నారు. రాబోయే ఎన్నికల్లో మతతత్వ, కులతత్వ పార్టీలకు దళితులు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ పార్టీ అఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎం. సుభాన్, ప్రజారాజకీయ కూటమి రాష్ట్ర కో కన్వీనర్ ప్రత్యూష సుబ్బారావు, భారత్ బచావో ఉద్యమం రాష్ట్ర అధ్యక్షులు సి.ఎస్. ఆర్. భాస్కర్, మేలుకో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ లక్ష్మణరావు, కట్టి కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యాయురాలు రెడ్డి రమణమ్మ, డాక్టర్ ఇ.జయరాజ్, టి చంగలరావు, అంగదాల పూర్ణచంద్రరావు, ఆర్.పి.ఏ. పార్టీ వెంకటేశ్వరరావు, బిసి సంక్షేమ సంఘంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి. వి. రమణయ్య, కొమ్మరగిరి శ్రీనివాస రావు, మహిళా నేతలు సి హెచ్ హేమలత, సురేఖ, దేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్‌నగర్‌లో ప్రత్యేక క్యాంప్ ద్వారా 'మ్యాక్సీవిజన్' వైద్యసేవలు



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

సర్వేంద్రియానం నయనం ప్రదానం... కంటిపరీక్షలు, చికిత్సా విధానంలో జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించిన 'మ్యాక్సీవిజన్' సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి గురువారం ప్రకాష్‌నగర్‌లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రత్యేక క్యాంప్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా క్యాంప్ కౌన్సిలర్ రాజేశ్వరి మాట్లాడుతూ తమ సంస్థ తరఫున ఇటువంటి క్యాంప్‌లు తాము గతంలో కూడా ఎన్నో నిర్వహించామని, ఈ క్యాంప్‌ల ద్వారా కంటి ఇబ్బందులు వున్న ఎంతో మంది తమ సలహాలు, సూచనలు ఇచ్చి అవసరమైతే చికిత్సల ద్వారా కూడా పూర్తిగా వారి కంటి ఇబ్బందులను పోగొడుతున్నామన్నారు. పేద, మధ్య తరగతి వారికి తమ వంతు సహకారంగా తమ సంస్థ ద్వారా చికిత్సలలో కూడా రాయితీలు కల్పిస్తున్నామన్నారు. 'మ్యాక్సీవిజన్'లో ఎంప్లాయ్ హెల్త్ కార్డ్‌తో పాటు తదితర కంపెనీల హెల్త్ కార్డులను కూడా ఉపయోగించుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. తమ సంస్థలో అంతర్జాతీయ టెక్నాలజీ వున్న పరికరాల ద్వారా అత్యాధునిక వైద్య విధానం ద్వారా, నిష్ణాతులైన వైద్యుల పర్యవేక్షణలో వైద్య పరీక్షలు, చికిత్సలు జరుగుతాయన్నారు. 'మ్యాక్సీవిజన్'లో కాటరాక్ట్, రిఫ్రాక్టివ్, కరోనియా, రెటీనా, గ్లకోమా తదితర సర్వీసులు, పిల్లల ఐ కేర్, ఆప్టికల్ సర్వీసెస్, కాంటాక్ట్ లెన్స్ తదితర సర్వీసులతో కూడిన వైద్య చికిత్సలు అందజేస్తున్నామన్నారు. 'మ్యాక్సీవిజన్' అన్ని ముఖ్య పట్టణాలలో అందుబాటులో సేవలు అందిస్తుందన్నారు. కంటి ఇబ్బందులు వున్న వారు కొన్ని అపోహలలో వుంటారు. అలాంటి వారికి ఇక్కడ కౌన్సిలింగ్ ద్వారా వివరించి చికిత్సలో భద్రత, గ్యారంటీ, అతి తక్కువ ఖర్చుతో అందజేస్తున్నామన్నారు. సాధ్యమైనంత వరకు మారుమూల ప్రాంతాల వారికి కూడా వైద్యసేవలు అందించడమే 'మ్యాక్సీవిజన్' ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ నిర్వాహకులు మునేశ్వరరావు, అప్టామిట్రిస్ట్ పాషా, వైద్యులు, వైద్యశాఖాధికారులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల కోసం ఆర్థిక లోటు ఉన్న రాష్ట్రంగా దేశంలో నిలిపారు : నేతి మహేశ్వరరావు




**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

ఆంధ్రప్రదేశ్ ఆర్థికస్థితి ని దృష్టిలో పెట్టుకొని పార్టీలు రాబోయే ఎన్నికలలో హామీలు ఇస్తున్నారా? లేదా గెలవడం కోసం హామీలు ఇచ్చి గెలిచాక ప్రజలను మోసం చేయబోతున్నారా? అని ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరమ్ అధ్యక్షులు నేతి మహేశ్వరరావు ప్రశ్నించారు. బుధవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో నేతి మహేశ్వరరావు మాట్లాడుతూ... పాలకులు గెలుపు రాజకీయాల కోసం అన్నట్టు ఆర్థిక విధానాలను రూపొందించి ఆర్థిక లోటు ఉన్న రాష్ట్రంగా దేశంలో నిలిపారని మండిపడ్డారు. తీసుకొస్తున్న అప్పులు సంక్షేమ పథకాలకు ఖర్చు పెడుతూ అభివృద్ధిని గాలికి వదిలేసారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పరిస్థితులను పరిగణలోకి తీసుకొని ఆదాయాన్ని పెంచే కార్యక్రమాలతో ఆర్థిక లోటును భర్తీ చేయాల్సిన ప్రభుత్వాలు తీవ్ర ఆర్థిక లోటు పైపు రాష్ట్రాన్ని తీసుకొని పోతున్నాయి. విభజన మన ఆంధ్ర జాతిని అగాధంలోకి నెట్టిందని, హైదరాబాద్ కోసం తెచ్చిన లక్షల కోట్ల అప్పులు పంచారు. ఆదాయం వచ్చే హైదరాబాద్ ని తెలంగాణకి ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాబడి నుంచి జీతాలు మిగతా ఖర్చులు అలాగే వడ్డీ అప్పులు తాలూకు చెల్లింపులను తీసివేస్తే సంక్షేమం కూడా చేయలేని పరిస్థితి ఉందని అన్నారు. ఆరోగ్యశ్రీ లేకుండా చేశాడు. రాష్ట్రంలో పేద ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. దీనికి జగన్మోహన్‌రెడ్డి ఏ రకమైన సమాధానం చెప్తాడని, రాజశేఖర్‌రెడ్డి వారసుడుని అని చెప్పుకోవడం కాదు నీ తండ్రి తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీని ఏం చేసావని, సంపూర్ణ మద్యపాన నిషేధం చేసిన తర్వాతే ఓట్ల అడగడానికి వస్తాను అన్నావు? దాని పరిష్కరించాకే ఓట్లను అడుగు, నీ తండ్రి ఫీజు రియంబర్స్మెంట్ తీసుకువచ్చారు. దానిని నువ్వు తూట్లు పొడిచావు. ఆర్థిక అంశాల పైన మాతో చర్చికు వచ్చే దమ్ము ధైర్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా అని, మీ బిడ్డ మీకు ఇస్తున్నాడు అని చెప్తున్న జగన్మోహన్‌రెడ్డి మీ బిడ్డ మీ నెత్తి మీద ఎంత అప్పు పెట్టాడో చెప్పాలన్నారు. ప్రత్యేక హోదా, పోలవరం, అమరావతి ప్రాజెక్ట్ లకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వసుంధరాదేవి, జొన్నల గడ్డ శ్రీనివాసరావు, బొప్పన రాజశేఖరరావు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా ముగిసిన అంశం కాదు, తెరిచిన పుస్తకం : దశరధరామిరెడ్డి



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

యునైటెడ్ ఫ్రంట్ జాయింట్ యాక్షన్ కమిటీ మరియు ప్రజా సంఘాల నాయకులు దశరథ రామిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు దశరథరామిరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిజిస్టర్ అయిన 71 రాజకీయ పార్టీలు రిజిస్టర్ కానీ పార్టీలు కూడా కలుపుకొని ఒక మహాకూటముగా ఏర్పడి రాష్ట్రంలో ఉన్న ప్రధాన పార్టీలను ఎదుర్కొనే ఓడించే విధంగా ఇంకా కలిసి పనిచేస్తామని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, పోలవరం ప్రాజెక్టు మరియు రాజధాని కోసం, పట్టించుకోకుండా రాష్ట్రంలో ఉన్న టిడిపి, వైసిపి పార్టీలు రెండు పార్టీలు కూడా భారతీయ జనతా పార్టీకి కాళ్ళకింద తొత్తులా పనిచేస్తున్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఇలాంటి పార్టీలను గెలిపించి అధికారం ఇస్తే ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రాష్ట్ర అభివృద్ధి చెందకుండా అప్పులు పాలఅవుతుందని అన్నారు. ప్రత్యేక హోదా రాష్ట్రానికి ప్రధాన హక్కు ప్రత్యేక హోదా గురించి పది సంవత్సరాలు అవుతున్నా సరే రెండు పార్టీలు కూడా ఏ విధంగా స్పందించకపోయి తిరిగి ప్రజలకు, లేనిపోని బూటక మాటలతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని తెలిపారు. ప్రత్యేక హోదా ముగిసిన అంశం కాదని తెరిచిన పుస్తకం లాంటిదని, ప్రత్యేక హోదా ఇస్తేనే రాష్ట్ర అభివృద్ధి బాటలో ఉంటుందని తెలిపారు. యునైటెడ్ ఫ్రంట్ జాయింట్ యాక్షన్ కమిటీ దగ్గర అర్ధ బలం, ధన బలం, ఆర్థిక బలం, లేకపోయినా దోపిడీ దౌర్జన్యాలు చేయడం చేతకాకపోయినా నీతి నిజాయితీగా పోరాడే గుణం ఉందని,గుండెల్లో ధైర్యం ఉందని తెలిపారు. ఇప్పటికే ఎలక్షన్లు 60 రోజులు ఉందని రాష్ట్రంలో రెండు ప్రధాన పార్టీలు డబ్బును నీరులా పారిస్తూ జనాల్ని ఆకర్షిస్తూ తమ ప్రసంగాలను కొనసాగిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఉన్న మేధావులు విద్యావేత్తలు, యువత, అందరూ కలిసి ఈ రెండు ప్రధాన పార్టీలను ఓడించే విధంగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమరావతి బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పోతుల బాలకోటయ్య, నవతరం పార్టీ అధ్యక్షులు రావూసుబ్రహ్మణ్యం, రెల్లి సంక్షేమ సంఘం నాయకులు సిరంశెట్టి నాగేంద్ర, ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ కందుల పరమేష్ మరియు ప్రజా సంఘాలనాయకులు పాల్గొన్నారు.

## టీడీపీలో మైలవరానికి బీసీకి సీటు దక్కేనా..?

### –టీడీపీలో ఉన్న ఓ మహిళే బీసీలకు కేటాయించాలని కోరుతున్న వైనం

**మైలవరం, నేటి పత్రిక ప్రజావార్త :**



ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలో అధికార వైసీపీతో పాటు అటు టీడీపీ, బీజేపీ పార్టీల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు ఎవరనేది నాయకుల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో రోజురోజుకు ఇరుపార్టీల తరఫున ముఖ్య నాయకులతో పాటు పోటీ చేయాలని ఆసక్తి ఉన్న మరికొందరు తమదైన శైలిలో పావులు కదుపుతున్నారు. అదేవిధంగా మరోవైపు వీరి ప్రచారానికి సోషల్ మీడియా ప్రధాన వేదికగా మారింది. ఇప్పటివరకు మైలవరం నియోజకవర్గానికి సంబంధించి ఏ పార్టీ తరఫున అభ్యర్థులను ప్రకటించకపోవడంతో అసలు ప్రచారంలో ఉన్నారా.. ఉంటారా.. ఉండరా...? అనే ప్రచారం కూడా జోరుగా కొనసాగుతుంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వైసీపీకి గాని తెలుగుదేశం పార్టీకి గాని ఆ పార్టీలో ఉన్న నాయకులే వ్యక్తిరేకం కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నుండి ఇబ్రహింపట్న కొండపల్లి మున్సిపాలిటి 17వార్డు కౌన్సిలర్ ముప్పాసాని భూలక్ష్మి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు పెద్దపీట వేస్తానని వారికి న్యాయం చేస్తానని అనేకసార్లు బహిరంగ సభలు వేదికగా ప్రకటించిన నేపథ్యంలో బీసీ తరఫున మైలవరం నియోజకవర్గంలో తనకు సీటు కేటాయించాలని మీడియా సముఖంగా గతంలో అనేకసార్లు ఆమె కోరారు. తనకు ప్రజల్లో ఉన్న ఆదరణ, ప్రజలు చూపిస్తున్న ఆప్యాయత మైలవరం నియోజకవర్గంలో ఉన్న పట్టుతో ప్రజలు తనను ఆహ్వానిస్తున్నట్లు భూలక్ష్మి తెలిపారు. టీడీపీ తరఫున సీటు కనుక బీసీ వర్గానికి చెందిన తనకు కేటాయిస్తే గెలుపొంది తీరుతానని, లేనిపక్షంలో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి విజయం సాధిస్తానని భూలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు.

## ప్రముఖులకు చిరంజీవి విందు...ముఖ్యమంత్రి రేవంత్ హాజరు

**హైదరాబాద్, నేటి పత్రిక ప్రజావార్త :**



ప్రతిష్టాత్మక పద్మవిభూషణ్ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా సినీ నటుడు చిరంజీవి గత రాత్రి హైదరాబాద్‌లో విందు ఏర్పాటుచేశారు. దీనికి హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి మెగాస్టార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. మెగాస్టార్‌కు ఈ అవార్డు రావడం మనందరికీ గర్వకారణమని వ్యాఖ్యానించారు. సినీ హీరో రామ్‌చరణ్‌తో కూడా కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, మాజీ మంత్రి డీకే అరుణ, సినీ నిర్మాత టి.సుబ్బరామిరెడ్డి, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.

## వన్‌స్టాప్ సెంటర్‌లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తు చేసుకోండి

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో నడుస్తున్న వన్ స్టాప్ సెంటర్‌లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిపై పనిచేసేందుకు అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమం, సాధికారత అధికారి జి.ఉమాదేవి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సెంటర్ అడ్మినిస్ట్రేటర్-1, కేసు వర్కర్-2, సైకో-సోషల్ కౌన్సెలర్-1, పూర్తిస్థాయి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన ఆఫీస్ అసిస్టెంట్-1, మల్టీ పర్పస్ స్టాఫ్/కుక్-3, సెక్యూరిటీ గార్డ్/నైట్ గార్డ్-3 ఖాళీలు ఉన్నట్లు వెల్లడించారు.

ఆసక్తిగల అభ్యర్థులు ntr.ap.gov.in నుంచి దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకొని.. పూర్తిచేసిన దరఖాస్తుకు గెజిటెడ్ అధికారితో అటెస్ట్ చేయించిన ధ్రువపత్రాల నకళ్లను జతచేసి జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం, డోర్ నెం: 6-93, కార్మెల్ చర్చి ఎదురు రోడ్, కానూరు, విజయవాడలో ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గం. లోపు సమర్పించాలని సూచించారు.

# విజయవాడ వెస్ట్ సీటు ముస్లింనైన నాకు కేటాయించాలి

– పవన్‌కళ్యాణ్, చంద్రబాబులకు గయాజుద్దీన్ వినతి
– ఆత్మీయ సమావేశం బల నిరూపణ
కాదు...సంఘటితత్వానికి నిదర్శనం




**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**
రానున్న ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టిక్కెటు ముస్లిం సామాజిక వర్గానికి చెందిన తనకు కేటాయించాలని జనసేనాని పవన్‌కళ్యాణ్, తెలుగుదేశం అధ్యక్షులు చంద్రబాబులకు జనసేన నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ ఛైర్మన్ షేక్ గయాజుద్దీన్ (ఐజా) విజ్ఞప్తిచేసారు. శుక్రవారం భవానీపురంలోని మసీదు రజా వీధిలో గయాసుద్దీన్ ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో మసీదే రజా కమిటీ ప్రెసిడెంట్ ఖలీల్, సెక్రటరీ సాదిక్, పెద్దలు భాషాభాయ్ తదితరులతో పాటుగా పలువురు ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో గయాసుద్దీన్ మాట్లాడుతు జనసేన–టిడిపి పొత్తును అభినందిస్తూ ముస్లిం మైనార్టీలు పెద్దయెత్తున రావడం ఎంతో అభినందనీయమని అన్నారు. బిజెపితో పొత్తుపై ముస్లిం మైనార్టీల్లో అనుమానాలు వుంటే మా నాయకుడు పవన్‌కళ్యాణ్ ముస్లింలకు దేశంలో ఏదైనా జరిగితే వారికి అండగా ముందు నిలబడేది నేనేనని మాకు తెలియచేసారన్నారు. వైసీపీ పాలనలో రాజ్యాంగం ప్రకారం మైనార్టీలకు రావాల్సిన వాటా, రిజర్వేషన్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, అదేవిధంగా రావాల్సిన ప్రభుత్వ సబ్సీడీలు రాలేదన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నో హామీలిచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిలో ఒక్కటి కూడా నిలబెట్టుకోలేదని విమర్శించారు. హజ్ హౌస్ నిర్మాణం వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు. నాడు హజ్ హౌస్ నిర్మాణానికి చంద్రబాబు శంకుస్థాపన చేసారని, అటుపై జగన్మోహనరెడ్డి నిర్మిస్తామని చెప్పినా ఆచరణలో మాత్రం చేయలేదని అన్నారు. ఇందాద్‌ఘర్ శిధిలావస్థకు చేరినా మరమ్మతులు కూడా చేయడం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ముస్లింలను కేవలం ఓటుబ్యాంక్ గానే ఉపయోగించుకున్నాడని గయాసుద్దీన్ ధ్వజమెత్తారు. పశ్చిమ నియోజకవర్గంలో వెలంపల్లి ఓడిపోతాడనే ఇక్కడ నుంచి వెలంపల్లిని సెంట్రల్ నియోజకవర్గంనకు మార్చారని విమర్శించారు. వన్‌టౌన్ తర్వాత అత్యంత ముస్లింజనాభా వున్న భవానీపురంలో ఎమ్మెల్యే వెలంపల్లి, వైసీపీ ప్రభుత్వం ఏం అభివృద్ధి చేసారని సూటిగా ప్రశ్నించారు. ఈ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యేలు ముస్లింమైనార్టీలకు చేసిందేమీలేదని విమర్శలు గుప్పించారు. అధికార వైసీపీ పార్టీ ముస్లింలకు ఎన్నో హామీలిచ్చి బుట్టదాఖలా చేసిందన్నారు. ముస్లింలకు రుణమాఫీ అమలుచేయలేదని అన్నారు. కోస్తాంధ్ర నుంచి విజయవాడ వరకూ ముస్లింలకు ప్రాతినిధ్యం ఇవ్వగలది ఒక్క విజయవాడ పశ్చిమ నియోజకవర్గం మాత్రమేనని గయాజుద్దీన్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ముస్లింలకు చేసిన న్యాయం ఏమిటో వైసీపీ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదలచేయాలని ఆయన డిమాండ్ చేశారు. షాహుస్సేన్ ఖాద్రీదర్గాలను కూలగొట్టి భక్తులను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ముస్లింలను ఓటు అడిగే హక్కు వైసీపీకి లేదని అన్నారు. ముస్లింలకు సరైన నాయకత్వం లేక వెనకబడ్డారన్నారు. ముస్లింలకు ఒక్కశాతం కూడా ఎమ్మెల్యే నుంచి మర్యాదగానీ, గౌరవం కానీ లేదన్నారు. మీకోసం పనిచేసేవారు కావాలా లేక మోసం చేసి వెళ్లిపోయేవారు కావాలా అని ప్రశ్నించారు. పవన్‌కళ్యాణ్, చంద్రబాబు ఆశయాలను ముస్లింల వద్దకు తీసుకువస్తానని అన్నారు. ఈసారి ముస్లింలంతా జనసేనపార్టీతో ప్రయాణం చేయాలని గయాజుద్దీన్ పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సదస్సులో వందలాదిమంది పాల్గొనడం అభినందనీయమని అన్నారు.

## మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై ప్రముఖ కంపెనీల ఆసక్తి : సీఎం రేవంత్‌తో భేటీ



**హైదరాబాద్, నేటి పత్రిక ప్రజావార్త :**
హైదరాబాద్ మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. ఇవ్వాల (మంగళవారం–ఫిబ్రవరి 6) సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఇటీవల లండన్, దుబాయ్ పర్యటనలో ముఖ్యమంత్రి అక్కడి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులను పరిశీలించారు. దుబాయ్‌లో పలు విదేశీ కంపెనీలు, డిజైన్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు, కన్సల్టెన్సీ నిపుణులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తదుపరి సంప్రదింపుల్లో భాగంగా హైదరాబాద్ అర్బన్ డెవెలప్మెంట్ అథారిటీ, మూసీ డెవెలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు వివిధ కంపెనీలతో చర్చలు జరుపుతున్నారు. ఇందులో భాగంగా సింగపూర్ కు చెందిన మెయిన్హార్ట్ కంపెనీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. వివిధ దేశాల్లో తాము చేపట్టిన ప్రాజెక్టు డిజైన్లతో పాటు హైదరాబాద్లో మూసీ డెవెలప్మెంట్కు అనుసరించాల్సిన ప్రాజెక్టుల నమూనాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. హైదరాబాద్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నమూనాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులకు సూచించారు. అవుటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు, సిటీ చుట్టూ రాబోయే రైలు మార్గాల విస్తరణతో రాబోయే రోజుల్లో హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయని అన్నారు. వాటికి అనుగుణంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్మెంట్ నమూనాలు రూపొందించాలని సూచించారు. మెయిన్ హార్ట్ గ్రూప్ సీఈవో ఒమర్ షహజాద్, సురేష్ చంద్ర తో పాటు ప్రతినిధి బృందం సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్మెంట్ అథారిటీ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్ఎండిఏ జాయింట్ కమిషనర్, మూసీ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ఆమ్రపాలి ఈ భేటీలో పాల్గొన్నారు.

## స్మార్ట్ కార్డ్స్ ఆర్సీ డీఎల్ అందజేత



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**
పోస్టు ద్వారా తిరిగివచ్చిన ఆర్సీ డ్రైవింగ్ లైసెన్సుల స్మార్ట్ కార్డులను కార్యాలయంలో అందజేయడం జరుగుతుందని వాహనయజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డీటీసీ యం.పురేంద్ర కోరారు. స్థానిక బందరు రోడ్డులోని డీటీసీ కార్యాలయం నుండి మంగళవారం ఒక పత్రిక ప్రకటనను విడుదల చేసారు. ఈ సందర్భంగా డీటీసీ యం పురేంద్ర మాట్లాడుతూ వాహన రిజిస్ట్రేషన్లు వాహనాల బదిలీల సమయాలలో పేర్కొన్న చిరునామా ప్రకారం పోస్టు ద్వారా స్మార్ట్ కార్డులను పంపించడం జరిగిందని, వాటిని వాహన యజమానులు అందుకోలేని కారణంగా ఆర్సీ డ్రైవింగ్ లైసెన్సుల స్మార్ట్ కార్డులు తిరిగి కార్యాలయంనకు వచ్చాయన్నారు. తిరిగొచ్చిన స్మార్ట్ కార్డులను కార్యాలయంలోనే నేరుగా తీసుకొనే వెసులుబాటును కల్పిస్తున్నామని డిటిసి యం పురేంద్ర తెలిపారు. వాహన చోదకులు, వాహన యజమానులు తమ గుర్తింపు కార్డుతో వచ్చి ఆర్సీ డ్రైవింగ్ లైసెన్సుల కార్డులను పొందొచ్చన్నారు. ఆర్సీ డ్రైవింగ్ లైసెన్సుల కార్డులను అందజేయడానికి ప్రతి శుక్ర, శనివారాల పని దినాలలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటుచేస్తున్నమని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. పరివాహన్ వెబ్‌సైట్‌లో నమోదైన కొత్త రిజిస్ట్రేషన్లు, వాహన బదిలీలకు సంబంధించి ఆర్సీలను, డ్రైవింగ్ లైసెన్సు రెన్యూవల్ కు సంబంధించిన డీఎల్ కాపీలను డౌన్లోడ్ చేసుకోవాలని డీటీసీ తెలిపారు.

## నగరంలో "హాఫ్ శారీ & వెడ్డింగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్" ప్రారంభం



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త:**
ఆభరణ ప్రియులకు దక్షిణాదిలో ప్రఖ్యాతి గాంచిన పిఎంజె జ్యువెల్స్ సోమవారం విజయవాడలో అతిపెద్ద "హాఫ్ శారీ & వెడ్డింగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్"ను ఆవిష్కరించింది. సోమవారం ఎంజీరోడ్డులోని వివంత హెూటల్‌లో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ చేతుల మీదుగా ఎగ్జిబిషన్ ఆవిష్కరణ జరిగిన కార్యక్రమంలో పిఎంజె జ్యువెల్స్ ఏపీ రాష్ట్ర అధినేత హైదర్ అలీ, విజయవాడ పిఎంజె జ్యువెల్స్ స్టోర్ హెడ్ మోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ... కళాత్మక ఆభరణాల రూపకల్పనలో మన దేశ, రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని నిలబెట్టే బ్రాండ్‌గా పిఎంజె జ్యువెల్స్ నిలిచిందన్నారు. నగర ప్రజలు తప్పనిసరిగా సందర్శించవలసిన ప్రదేశం అని తెలిపారు. పిఎంజె జ్యువెల్స్ ఎపి రాష్ట్ర అధిపతి హైదర్ అలీ మాట్లాడుతూ హాజరైన వారి నుండి లభిస్తున్న స్పందన చూసి సంతోషాన్ని వ్యక్తంచేస్తూ ప్రదర్శనలోని వైవిధ్యం, నాణ్యత వినియోగదారులకు అందించడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఆభరణాలను ఎంచుకోవడానికి మా కస్టమర్లకు మేము సహాయం, సలహాలను అందించాలనుకుంటున్నామన్నారు. పిఎంజె జ్యువెల్స్ హెడ్ మోహన్‌కృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం పిఎంజె జ్యువెల్స్ అద్భుత సేకరణ, కళాత్మకతను సూచిస్తుందని మా కస్టమర్‌లకు చిరస్మరణీయమైన అనుభవాలను సృష్టిందన్నారు. ఫిబ్రవరి 5 నుంచి 7వ తేదీ వరకు 3 రోజులపాటు ఈ అద్భుత ప్రదర్శన జరుగుతుంది. ఈ ప్రదర్శనలో సంప్రదాయం, సమకాలీన డిజైన్‌లతో 10,000 పైగా హ్యాండ్‌క్రాఫ్ట్ డిజైన్లు, బంగారం–వజ్రాలతో కూడిన ఈ వివాహ ఆభరణాల శ్రేణి రోజువారీ దుస్తులు, పండుగల డిజైన్లు, సీజన్‌కు మాత్రమే కాకుండా ఆఫీస్, పార్టీవేర్‌గా కూడా ఉపయోగపడే వజ్రాలు, పోల్కి, అరుదైన రత్నాలైన రూబీ, నీలమణి, పచ్చల ఆభరణాలు కూడా లభ్యమవుతాయి. ఎగ్జిబిషన్‌లో పిఎంజె జ్యువెల్స్ ప్రదర్శించిన అయోధ్య రామమందిరం గోల్డ్ మినియేచర్ 22 కిలోల బంగారంతో 100% చేతితో తయారు చేయబడింది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఎగ్జిబిషన్‌కు నగర ప్రజలు, ప్రముఖ సెలబ్రిటీలు తదితరులు హాజరుకానున్నారు.

## రానున్నది జనసేన, తెలుగుదేశం ప్రభుత్వమే...: గయాసుద్దీన్



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త:**
రానున్న ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలుపొంది జనసేన, తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పాటు కావడం తథ్యమని జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా) అన్నారు. బుధవారం ఐజా రథ యాత్ర పేరుతో పాల ఫ్యాక్టరీ వద్ద నుంచి వేలాదిమంది అభిమానులు కార్యకర్తలు వెంటరాగా గయాసుద్దీన్ పంజా సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గయాసుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ జనసేనాని పవన్‌కళ్యాణ్, తెలుగుదేశం అధినేత చంద్రబాబుల ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పడబోతోందని చెప్పారు. కోస్తా ఆంధ్రాలో విజయవాడ పశ్చిమ మాత్రమే మైనార్టీలకు కంచుకోట వంటిదని, అందుకే విజయవాడ పశ్చిమ సీటును మైనార్టీలకు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. పశ్చిమలో జనసేన పార్టీకి ఉన్న ఏకైక మైనార్టీ నాయకుడిని తానేనని ఐజా చెప్పారు. గత ఎన్నికల నుంచి పార్టీ కోసం తాను ఎంతో కష్టపడుతున్నానని, అనేక కార్యక్రమాలను, ప్రజాసేవ కార్యక్రమాలను చేసినట్లు ఆయన వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోదరులంతా జనసేన, టిడిపిలకి మద్దతు ప్రకటిస్తున్నారని ఆయన చెప్పారు. వైసిపి ప్రభుత్వం మైనార్టీలకు ఇచ్చిన ఏ వాగ్దానాన్ని నెరవేర్చలేదని లేదని విమర్శించారు. అందుకే రానున్న ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పేందుకు మైనార్టీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. పశ్చిమ టిక్కెట్‌ను పొత్తులో భాగంగా తెలుగుదేశం, జనసేన పార్టీలో ఎవరికిచ్చినా తాము పార్టీ నిర్ణయాన్ని శిరసావహిస్తామని అన్నారు. జనసేన పార్టీ జెండా మోస్తున్న సిన్సియర్ నాయకుడు అయిన తాను జనసేన తరఫున తనకు పశ్చిమ టిక్కెట్ కేటాయించాలని ఆశించడంలో తప్పులేదని గయాసుద్దీన్ స్పష్టంచేశారు. నేటి తన ప్రజా యాత్రలో పెద్ద సంఖ్యలో యువత మహిళలు పాల్గొనడం పట్ల ఆయన కృతజ్ఞతలు చెప్పారు. గత నెలలో ఐజా ప్రజా యాత్ర పేరిట భవానిపురంలో చేసిన పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని అన్నారు. నేటి రెండవ యాత్రకు కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు, జనసేన అభిమానులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగిందని చెప్పారు. కాగా మార్గ మధ్యంలో సర్దార్ మరుపిళ్ళ చిట్టి విగ్రహానికి ఐజా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ పాదయాత్రలో జనసేన, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఐజా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## అందరికీ ఉపయుక్తంగా మీడియా డైరీ



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**
విస్తృత సమాచారంతో కూడిన మీడియా డైరీ 2024 జర్నలిస్టులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) నాయకులు ఉద్ఘాటించారు. క్రమం తప్పకుండా ప్రతి ఏడాది ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర డైరీని, ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ మీడియా డైరీని తీసుకురావడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. సమాచారాన్ని, ముఖ్యమైన సంఘటనలను నిక్షిప్తం చేసుకోవడానికి డైరీ ఎంతో దోహదపడుతుందని నాయకులు అన్నారు. ప్రతి జర్నలిస్టు డైరీ రాయడాన్ని అలవర్చుకోవాలని కోరారు.
ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనియన్ అధ్యక్షులు చావా రవి అధ్యక్షతన జరిగిన డైరీ ఆవిష్కరణ సభలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర డైరీని ఐజెయు కార్యదర్శి డి.సోమసుందర్, ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ డైరీని సి.చానల్ అధినేత టీ.వీ రమేష్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. విజయవాడ యూనిట్ తొలిసారిగా తీసుకొచ్చిన క్యాలెండర్‌ను ఏపీయుడబ్ల్యూజే అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు ఆవిష్కరించారు. డైరీల ఆవిష్కరణకు ముందు రమేష్ బాబు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, డి.సోమసుందర్, ఐ.విసుబ్బారావు, ఐజెయి కౌన్సిల్ సభ్యులు ఎస్.కే.బాబు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి మాట్లాడుతూ ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని, వారికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వారి ఎన్నికల ప్రణాళికలో పొందుపర్చాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు తమ సహాయ, సహకారాలు వుంటాయని రమేష్‌బాబు హామీ యిచ్చారు. వేదికపై ఏపీడబ్ల్యూజే ఉపాధ్యక్షులు, విజయవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కంచెల జయరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు యేచూరి శివ ఆశీనులయ్యారు, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు తొలుత స్వాగతం పలికి వక్తలను వేదికపైకి ఆహ్వానించారు. ఏపీయూడబ్ల్యూజే కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు. హాజరైన జర్నలిస్టులతో ప్రెస్‌క్లబ్ కిక్కిరిసిపోయింది.

## యాచకుడే దాతగా మారి రూ.లక్ష విరాళం

– ఇప్పటి వరకు రూ. 9.54 లక్షల విరాళం



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**
యాచకుడే దాతగా మారి మందిర అబివృద్ధికి విరాళం అందజేయటం షిర్డీసాయి బాబావారి మహిమకు నిదర్శనమని ముత్యాలంపాడు శ్రీషిర్డీసాయి బాబా మందిరం గౌరవాధ్యక్షులు డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి అన్నారు. స్థానిక ముత్యాలంపాడు శ్రీషిర్డీసాయి బాబా మందిరంలో శుక్రవారం యాచకుడు యాదిరెడ్డి మందిర అభివృద్ధికి గానూ రూ.లక్ష విరాళంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే బాబా మందిరానికి రూ. 8లక్షల 54వేల 691 విరాళంను యాదిరెడ్డి అందజేశారని ఇప్పుడు మరో లక్ష రూపాయల విరాళం అందజేయటం అభినందనీయం అన్నారు. భక్తులు, దాతల సహకారంతో ఆంధ్రా షిర్డీగా విరాజిల్లుతున్న ముత్యాలంపాడు బాబావారి మందిరంలో కోరిన కోర్కెలు తప్పక నేరవేరుతాయని భక్తుల విశ్వాసం అన్నారు. షిర్డీ వెళ్ళి మొక్కులు తీర్చుకోలేనివారు వారి మొక్కులను ఇక్కడ తీర్చుకుంటున్నారని అన్నారు. షిర్డీలో మాదిరిగా అన్ని అధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాత యాచకుడు యాదిరెడ్డి మాట్లాడుతూ తాను బాబా మందిరం వద్ద యాచించి సంపాదించిన సంపాదన బాబావారికే ఇవ్వటం ఆనందంగా ఉందన్నారు. తన జీవితం బాబాకే అంకితమని తాను సేకరించే ప్రతీ పైసా దైవకార్యాలకే వినియోగిస్తానని అన్నారు. బాబావారికి సేవ చేసుకునే అవకాశం లభించటం తన అదృష్టంగా పేర్కొన్నారు. మందిర అధ్యక్షులు పొన్నలూరి లక్ష్మణరావు, కోశాధికారి మందలపర్తి సత్యశ్రీహరి ఆలయకమిటీ సభ్యులు యాదిరెడ్డిని అభినందించారు. అనంతరం బాబావారి శేషవస్త్రం ప్రసాదంతో యాదిరెడ్డిని గౌతంరెడ్డి చేతులమీదుగా సత్కరించారు.

## అంతర్జాతీయ హ్యూమన్ రైట్ అవార్డ్ అందుకున్న రత్నాకర్




**తెనాలి, నేటి పత్రిక ప్రజావార్త :**
పట్టణానికి చెందిన జర్నలిస్ట్, దర్శకుడు కనపర్తి రత్నాకర్ అంతర్జాతీయ హ్యూమన్ రైట్ అవార్డ్ శుక్రవారం అందుకున్నారు. ఒడిస్సాకు చెందిన ప్రముఖ విద్యా సంస్థ కుముడిని ఈ అవార్డును రత్నాకర్‌కు జర్నలిస్ట్‌గా, ఫిల్మ్ మేకర్‌గా చూపిన ప్రతిభకు గాను అందించారు. ఈ సందర్భంగా రత్నాకర్‌ను పాత్రికేయులు, మేకల సుబ్బారావు, పుట్ల పున్నయ్య, శ్రీకాంత్, దాసరి వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, శేఖర్, గుమ్మడి ప్రకాష్‌రావు, ఎస్.ఎస్. జహీర్ తదితరులు అభినందించారు.

## అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**
అర్హత ఉన్న జర్నలిస్టులకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఇంటి స్థలాలను మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. నగరంలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వం జర్నలిస్టులకు అందజేయనున్న ఇళ్ల స్థలాలకు సంబంధించి జర్నలిస్ట్ హౌసింగ్ స్కీం జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావుతో కలిసి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల మంజూరుపై చర్చించారు. జీ.ఓ.ఎం.ఎస్ నెంబర్ 535 ప్రకారం అర్హత ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లాలో అర్హత ఉన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు, ఫ్రీలాన్సర్స్, వెటరన్ పాత్రికేయులకు ప్రభుత్వ ఉత్తర్వుల్లో పొందుపరిచిన అర్హతలు, నిబంధనల ప్రకారం స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్, విజయవాడ వారి కార్యాలయం నుంచి ప్రాథమిక వెరిఫికేషన్ జరిగి జిల్లాకు 1,277 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. జిల్లాకు వచ్చిన దరఖాస్తులను ఆయా మండలాల తహసీల్దార్లకు పంపించి పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించేందుకు అవసరమైన స్థలాలను త్వరితగతిన గుర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లాస్థాయి కమిటీ సభ్యులు ఒ.వెంకటరామిరెడ్డి, తిరుమలరావు, పి.ఫణీంద్రరెడ్డి, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్వీ మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మురుగు, సెప్టిక్ ట్యాంక్ కార్మికుల జీవన భద్రత, మెరుగైన ఉపాధికి శ్రీకారం

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**



రాష్ట్రములోని మురుగు, సెప్టిక్ ట్యాంక్ కార్మికుల జీవన భద్రత, మెరుగైన ఉపాధి కల్పనే ధ్యేయంగా, భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ, పట్టణ గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ పథకం (నమస్తే)లో ప్రతి ఒక్కరూ నమోదు కావాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మానేజింగ్ డైరెక్టర్ గంధం చంద్రుడు తెలిపారు. మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ పైలట్ ప్రాజెక్ట్ అమలుకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పురపాలక సంఘాల పరిధిలో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో అన్నీ పురపాలక సంఘాల పరిధిలో ఉన్న మలమురుగు, సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరచే కార్మికుల గుర్తింపు ప్రక్రియ వేగంగా కొనసాగుతోందన్నారు. ఇందుకు గాను మలమురుగు శుభ్రపరచు కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ డ్రైవర్లు, హెల్పర్లుతో పాటు ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా నిమగ్నమై ఉన్నవారు తమ పరిధిలోని పురపాలక సంఘంలో నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ పథకం ద్వారా వివరాలను నమోదు చేసుకోవలసి ఉంటుంది. మరోవైపు ఇప్పటికే "నమస్తే" సమన్వయకర్తలు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నేతృత్వంలో మురుగు, సెప్టిక్ ట్యాంక్ కార్మికుల జీవన భద్రత, మెరుగైన ఉపాధి కార్యచరణ సిద్ధం చేసారు. ఈ పథకం ద్వారా మురుగు, సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు ప్రత్యేక పథకం నుండి ప్రత్యేక సదుపాయాలు అందుతాయని చంద్రుడు వివరించారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా రెట్టింపు వైద్య సహాయం అందించటం జరుగుతుందని, పిల్లలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్కాలర్షిప్ ద్వారా ఉన్నత, మెరుగైన విద్య అందించటం సాధ్యమవుతుందని తెలిపారు. ఎస్.ఎస్ కె ఎఫ్ డిసి ద్వారా జీవనోపాధికి గణనీయంగా రుణాలు అందించటం, గరిష్ట రాయితీతో సెప్టిక్ టాంక్ డి-స్లడ్జింగ్ వాహనాలను సమకూర్చటం జరుగుతుందన్నారు. భద్రత, జీవనోపాధి కొరకు శిక్షణ ఇవ్వటం వంటి లక్ష్యాలు సైతం కలిగి ఉన్నామని చంద్రుడు పేర్కొన్నారు. ఆసక్తిగల వారు https://drive.google.com/file/d/1wISLs2nk5JxE3ATmISsP0aA3anClXwBb/view మొబైల్ యాప్ లింక్ ద్వారా కూడా నమోదు కావచ్చన్నారు. ఈ ప్రాజెక్టు నిర్వహణ అధికారులుగా గంధం చంద్రుడుతో పాటు ఎస్.సి కార్పొరేషన్ విసి, ఎండి ఎస్.చిన్న రాముడును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

## రైల్వే స్టేషన్లలో టిక్కెట్ల కొనుగోలుకై డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తున్న దక్షిణ మధ్య రైల్వే

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

దక్షిణ మధ్య రైల్వే డిజిటల్ కార్యక్రమాల అమలులో ముందంజలో ఉంది. ఈ దిశలో భాగంగా యూ.టి.ఎస్.మొబైల్ యాప్, ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషీన్లు, పాయింట్ ఆఫ్ సేల్ మెషీన్లు ( పి.ఓ.ఎస్), యూ.పి.ఐ చెల్లింపులు మొదలైన వాటిని ప్రవేశపెట్టడం వంటి అనేక చర్యలు చేపట్టబడ్డాయి. ఆన్లైన్ సదుపాయాలను బలోపేతం చేయడానికి మరియు రైలు వినియోగదారులు సులభంగా మరియు సౌకర్యవంతంగా టిక్కెట్లు కొనుగోలు చేయడానికి, నగదు రహిత లావాదేవీలు మరియు డిజిటల్ చెల్లింపులను మరింతగా ప్రోత్సహించాలని నిర్ణయించడం జరిగింది. దీని ప్రకారం దాదాపు జోన్లోని అన్ని ముఖ్యమైన నాన్-సబర్బన్ స్టేషన్లు (ఎన్.ఎస్.జి.)1-4 మరియు సబ్-అర్బన్ కేటగిరీ స్టేషన్‌లలోని అన్ని ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ (పి.ఆర్.ఎస్.) మరియు అన్‌రిజర్వ్డ్ టికెటింగ్ సిస్టమ్ (యూ.టి.ఎస్.) కౌంటర్లలో పి.ఓ.ఎస్ మెషీన్లు మరియు యూ.పి.ఐ చెల్లింపులను ఏర్పాటు చేసింది. సాంకేతికత అభివృద్ధి చెందుతున్నందున, నగదు రహిత చెల్లింపులు బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. దీని ప్రకారం, ఆధునిక యుగం రైలు ప్రయాణీకులకు అనుగుణంగా సేవ చేయడానికి మరియు అన్నిశ్రేణుల రైలు వినియోగదారులలో ఆన్‌లైన్ లావాదేవీలను ప్రోత్సహించడానికి, రైల్వే కౌంటర్ టికెటింగ్‌లో డిజిటల్ చెల్లింపుల వాటాను మరింత పెంచడానికి దక్షిణ మధ్య రైల్వే సానుకూల ప్రయత్నాలు చేస్తోంది. దక్షిణ మధ్య రైల్వేలో ఈ ప్రయత్నంలో భాగంగా ప్రస్తుతం, పి.ఆర్.ఎస్. మరియు యూ.టి.ఎస్. టికెటింగ్ కోసం 466 పి.ఓ.ఎస్ యంత్రాలు అందుబాటులో ఉంచబడ్డాయి. ఈ పి.ఓ.ఎస్ మెషీన్‌లు డెబిట్/క్రెడిట్ కార్డ్‌ల ద్వారా చెల్లింపులను సులభతరం చేస్తాయి, తద్వారా సులభతరమైన మరియు సౌకర్యవంతమైన లావాదేవీలను అందజేస్తాయి. యాప్ స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోగలిగే వివిధ యూ.పి.ఐ యాప్‌ల ద్వారా కూడా ప్రయాణీకులు చెల్లింపులు చేసుకొనే వీలుకల్పించబడింది. యూ.పి.ఐ యాప్‌లు మొబైల్ ఫోన్‌ల ద్వారా సౌకర్యవంతమైన మరియు వేగవంతమైన చెల్లింపులను నిర్ధారిస్తాయి.

జోన్ అంతటా డిజిటల్ చెల్లింపు వ్యవస్థల వినియోగాన్ని మరింత మెరుగుపరచడానికి దక్షిణ మధ్య రైల్వే కార్యక్రమాలు చేపట్టింది. ఈ దిశలో భాగంగా, జోన్‌లో పి.ఓ.ఎస్, యూ.పి.ఐ మొదలైన డిజిటల్ చెల్లింపులను ఏర్పాటు చేయడానికి సాధ్యాసాధ్యాలు ఉన్న ఇదివరకు ఈ సౌకర్యం లేని నాన్-సబర్బన్ మరియు సబర్బన్ కేటగిరీ రైల్వే స్టేషన్లలో యంత్రాల అవసరాలను గుర్తించడం మరియు సమీక్షించడం జరుగుతుంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, రైల్వేలో డిజిటల్ ఇండియా చొరవను బలోపేతం చేయడానికి మరియు రైలు వినియోగదారులందరికీ సులభమైన మరియు వేగవంతమైన డిజిటల్ చెల్లింపు వ్యవస్థను బలోపేతం చేయడానికి సానుకూలంగా ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. టికెట్ కొనుగోలులో నగదు రహిత లావాదేవీలను అనుసరించాలని ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. తత్ఫలితముగా రైలు వినియోగదార్ల సమయాన్ని ఆదా చేయడమే కాకుండా వారికి సులభమైన మరియు సౌకర్యవంతమైన కొనుగోలు అవకాశాన్ని అందజేస్తుందని తెలియజేశారు.

## రెండు రికార్డు అసిస్టెంట్ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల

**రాజమహేంద్రవరం, నేటి పత్రిక ప్రజావార్త :**

తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు రెండు రికార్డు అసిస్టెంట్ పోస్టుల భర్తీ కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ సం.01/2019, తేదీ: 16.07.2019, కోవిడ్-19 కారణంగా పరీక్ష నిర్వహణ వాయిదా పడిన విషయాన్ని గతంలో పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేయడమైనదని, ఆ త్రాత పరీక్షను ఫిబ్రవరి 18వ తేదీన ఉ.10:00 గం. నుండి 12:30 గం. వరకు గోకవరం బస్టాండ్ సమీపంలోని రాజమహేంద్రి మహిళల డిగ్రీ మరియు పి.జి. కళాశాల నందు నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి. గంధం సునీత మంగళవారం ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ పరీక్ష కోసం షార్ట్ లిస్ట్ చేయబడిన అభ్యర్థులకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా హాల్ టికెట్లను పంపించగా, దరఖాస్తులో తెలిపిన చిరునామాలో అభ్యర్థులు లేకపోవడం మరియు ఇతర కారణాల వల్ల హాల్ టికెట్లు తిరిగి సంస్థకు వస్తున్నట్లు తెలిపారు. అలాంటి అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి వారి హాల్ టికెట్లను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజమండ్రి కార్యాలయమును నేరుగా సంప్రదించి పొందగలరని తెలిపారు.

## డిజిటల్ బోధన బాగుంది

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు విద్యా శాఖలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఐబీ (ఇంటర్నేషనల్ బాకలారియేట్) ప్రతినిధి, మెక్సికో దేశస్థులు ఆల్డో తన పర్యటన లో భాగంగా మంగళవారం ఎంకె.బేగ్ మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌ను సందర్శించారు. ఆల్డోకి ఎన్‌సిసి కేడేట్స్ గౌరవ వందనంతో పాఠశాలకు ఆహ్వానించారు. ఐబీ ప్రతినిధి ఆల్డో తొలుత తరగతి గదులను సందర్శించి, ఉపాధ్యాయులు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్ల వినియోగాన్ని, బోధనా కార్యక్రమాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబుల పనితీరును అడిగి తెలుసుకున్నరు. ఈ నేపథ్యంలో విద్యార్థులతో సంభాషిస్తూ ఆయా బోధనా అంశాలలో ప్రశ్నలు అడిగి సమాధానాలు విన్నారు. అనంతరం 'జగనన్న గోరుముద్ద'ను రుచి చూసి మధ్యాహ్న భోజనం వంట కార్మికులను అభినందిచారు. ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ఐబీ ప్రతినిధి ఆల్డోని సత్కరించారు.

వివిధ పాఠశాలలు సందర్శించిన ఐబీ ప్రతినిధి

అనంతరం కంకిపాడు మండలం పునాదిపాడు, ఈడుపుగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. పునాదిపాడులో భౌతిక శాస్త్ర, జీవ శాస్త్ర ప్రయోగశాలలు, ఇంగ్లీష్ లాంగ్వేజ్ లాబ్, ఈడుపుగల్లులో డ్రాయింగ్ ప్రదర్శన, సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించారు. వీటి వినియోగం పట్ల ఆల్డో ఉపాధ్యాయులను ప్రశంసాంచారు. ఈ పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన 'ఇండియన్ యోగా' ప్రత్యేక ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. అలానే విద్యార్థుల ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాన్ని చూసి అభినందించారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి, అడ్మిషన్ విధానం గురించి ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల వివరాలను, చేరే విధానాన్ని, వసతి గురించి అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులకు వెళ్లి బోధనా అభ్యాసన పద్ధతులు పరిశీలించారు. అక్కడ గిరిజన సంప్రదాయ నృత్యమైన థింసాను విద్యార్థినులు ప్రదర్శించగా, వారిని అభినందించారు. ఈ పర్యటనలో ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల విద్యాశాఖాధికారిణి తాహెరా సుల్తానా, ఎస్సీఈఆర్టీ ప్రొఫెసర్ డా. వై.గిరిబాబు యాదవ్, డీసీఈబీ సెక్రటరీ ఉమర్ అలీ, మున్సిపల్ స్కూల్ సూపర్ వైజర్ బి.రాజేష్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది సీఆర్పీలు పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధి రంగంలో నాబార్డు కృషి అభినందనీయం


**- రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన రెడ్డి**




**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**

గ్రామీణాభివృద్ధి రంగంలో నాబార్డు కృషి అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఆహార శుద్ధి మరియు సహకార శాఖామాత్యులు కాకాని గోవర్ధనరెడ్డి కొనియాడారు. సోమవారం నాబార్డు ఆధ్వర్యంలో వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన రాష్ట్ర పరపతి సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి నాబార్డు రూ..3.55లక్షల కోట్ల అంచనాతో రూపొందించిన స్టేట్ ఫోకస్ పేపర్ 2024-25ను ఆయన విడుదల చేశారు.ఈసందర్భంగా మంత్రి గోవర్ధనరెడ్డి మాట్లాడుతూ ఈఫోకస్ పేపర్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలో బ్యాంకరులు రూపొందించనున్న వార్షిక రుణ ప్రణాళిక(ఎసిపి)కు దిక్సూచిగా ఉండనుందని పేర్కొన్నారు. నాబార్డు గ్రామీణ సంక్షేమాన్ని పెంపొందించడంలో చురుకైన పాత్ర పోషించిస్తున్నందుకు అభినందిస్తూ వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న వివిధ సవాళ్ళను, వ్యవసాయ ఆదాయాలలో స్థిరమైన వృద్ధిని సాధించడానికి ప్రభుత్వం కార్పొరేట్ రంగం, ఆర్థిక సంస్థలు తగిన రోడ్‌మ్యాప్ తయారు చేయాలని సూచించారు.వ్యవసాయం, నీటిపారుదల, సామాజిక మరియు గ్రామీణ కనెక్టివిటీ రంగాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వానికి నాబార్డ్ మద్దతు ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం యొక్క వివిధ ప్రాధాన్య కార్యక్రమాలను పరిగణలోకి తీసుకుని బ్యాంకర్లు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళిక(క్రెడిట్ ప్లాన్)ను తయారు చేసేలా చూసుకోవాలని బ్యాంకర్లను కోరారు. రుణ వితరణ మరియు మౌలిక సదుపాయాల కల్పన ద్వారా సుస్థిర వ్యవసాయాన్ని సాధించాలని అన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు,వ్యవసాయ ఉత్పత్తుల వేల్యూ చైన్, విలువ జోడింపు మరియు కౌలు రైతులకి సిసిఆర్సి కార్డుదారులకి విరివిగా రుణ సదుపాయం కల్పించాలని మంత్రి గోవర్ధనరెడ్డి బ్యాంకర్లను కోరారు. కోవిడ్ మహమ్మారి కారణంగా ఏర్పడిన నిరాశాజనకమైన సమయాల్లోను రాష్ట్ర లక్ష్యాలను సాధించడంలో బ్యాంకర్లు చేసిన కృషిని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి అభినందించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఆర్కె మహానా మాట్లాడుతూ రాష్ట్ర రుణ ప్రణాళికను తయారు చేయడంలో నాబార్డు చేస్తున్న కృషిని అభినందించారు. బ్యాంకరులు తమ లక్ష్యాలు నిర్దేశించుకోడానికి ఈరుణ ప్రణాళికను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్బిసి కన్వీనర్ ఎం.రవీంద్ర బాబు మాట్లాడుతూ బ్యాంకులు ప్రస్తుత వార్షిక రుణ ప్రణాళికలో ఇప్పటికే 74 శాతం లక్ష్యాన్ని సాధించడం పట్ల ఎస్ఎల్బిసి తరుపున బ్యాంకరులు అందరికీ అభినందనలు తెలిపారు. ముఖ్య కార్యదర్శి చిరంజీవ్ చౌదరి మాట్లాడుతూ స్టేట్ ఫోకస్ పేపర్‌ను తీసుకు రావడంలో నాబర్డు చేస్తున్నకృషిని అభినందించారు. కమీషనర్ ఆఫ్ కోఆపరేటివ్స్ బాబు ఎ మాట్లాడుతూ ఉత్పత్తుల డిజిటలైజేషన్ కోసం ఆర్‌బిఐహెచ్ ప్లాట్ ఫారమ్‌లో అనుసంధానమైన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలియజేశారు. నాబార్డు జనరల్ మేనేజర్ డా.కెవిఎస్ ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్టేట్ ఫోకస్ పేపర్‌లో పొందుపర్చిన వివిధ అంశాలను సెక్టార్ల వారీగా వివరించారు. ఈసెమినార్‌లో ఉద్యానవన శాఖ కమీషనర్ శ్రీధర్, వ్యవసాయశాఖ కమీషనర్ శేఖర్‌బాబు, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఎండి వీరపాండ్యన్, ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి శారదా జయలక్ష్మి,నాబార్డు డిజియం డిఎస్.ఫణిఖర్ సహా పలువురు నాబార్డు, ఇతర బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు అండగా జగనన్న ప్రభుత్వం : మల్లాది విష్ణు



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

ఆటో కార్మికులకు జగనన్న ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. నున్నలో మంగళవారం జరిగిన రైల్వే ఆటో వర్కర్స్ యూనియన్ వన భోజనాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు ప్రసంగిస్తూ.. రేయింబవళ్ళు కష్టించి పని చేసే ఆటో కార్మికులంటే తనకి అపార గౌరవమని అన్నారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్ ఆటో వర్కర్స్ యూనియన్ తో తనకి విడదీయరాని బంధం ఉన్నట్లు వెల్లడించారు. ఆటో డ్రైవర్ల కష్టాలు, బాధలు స్వయంగా పాదయాత్ర ద్వారా గమనించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. వారిని ఆదుకునేందుకు వైఎస్సార్ వాహనమిత్ర పథకాన్ని రూపొందించారని వెల్లడించారు. 2018 మే 14న ఏలూరులో తనను కలిసిన ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఒక్క సెంట్రల్ నియోజకవర్గంలోనే ఇప్పటివరకు ఐదు విడతల ద్వారా 2,265 మందికి రూ. 10 కోట్ల ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు తెలిపారు. వాహనాల ఇన్సూరెన్స్, రిపేర్ ఖర్చులకు దోహద పడాలన్నదే జగనన్న ఆకాంక్ష అని పేర్కొన్నారు. అలాగే ఆటో యూనియన్ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు తాను సిద్ధంగా ఉంటానని తెలియజేశారు. కార్యక్రమంలో ఆటో కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిలకు వైరల్ ఫీవర్..టూర్లన్నీ క్యాన్సిల్

**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**

ఏపీలో ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో చేరి పీసీసీ పగ్గాలు అందుకున్న వైఎస్ షర్మిల తీరిక లేకుండా రాష్ట్రాన్ని చుట్టేస్తున్నారు. ఇప్పటికే రోజుకు మూడు జిల్లాల చొప్పున 9 రోజుల్లో సమీక్షలు పూర్తి చేసిన షర్మిల.. రెండో విడత టూర్‌కు సిద్ధమయ్యారు. అనంతపురం జిల్లాలో ఇవాళ స్థానికంగా పలు కార్యక్రమాలు ప్లాన్ చేసుకున్న షర్మిల ఆకస్మికంగా వీటిని చివరి నిమిషంలో రద్దు చేసుకున్నారు. వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న షర్మిల.. అనంతపురం టూర్ రద్దయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టగానే జిల్లాల్లో పర్యటించి స్థానిక పరిస్థితుల్ని తెలుసుకున్న షర్మిల.. మరోవైపు రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో అభ్యర్థుల్ని నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం తీరిక లేని షెడ్యూల్‌ను ప్లాన్ చేసుకున్నారు. అయితే అంతకు ముందు ఇంత సుదీర్ఘంగా తిరిగిన అనుభవం లేకపోవడంతో కాస్త ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఆమెకు వైరల్ ఫీవర్ సోకడంతో అనంతపురం టూర్‌ను రద్దు చేసుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. వాస్తవానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలో షర్మిల పలు కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉంది. ఇందులో ఇవాళ మడకశిర బహిరంగ సభలో పాల్గొనాల్సి ఉంది. రేపు సింగనమల నియోజకవర్గం నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించాల్సి ఉంది. సహపంక్తి భోజనం, కూలీలతో ముఖాముఖి కూడా ప్లాన్ చేశారు. అలాగే జాతీయ ఉపాధి హామీ పథకంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు, విభజన హామీలను జనంలోకి తీసుకెళ్లే విధంగా క్షేత్రస్థాయిలో పర్యటించాల్సి ఉంది. కానీ షర్మిల వైరల్ ఫీవర్ కారణంగా ఈ కార్యక్రమాలన్నీ రద్దయ్యాయి.

## మద్యం నిషేదించాలి...మత సమైక్యతని రక్షించాలి

**గాంధీదేశం ట్రస్ట్ వ్యవస్థాపకులు గాంధీ నాగరాజన్**

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**



మద్యం నిషేదించాలి...మత సమైక్యతని రక్షించాలి...అనే నినాదంతో మహాత్మా గాంధీని గాడ్సే హత్య చేసిన 30వ తేదీన ఆయనకు నివాళులు అర్పిస్తూ ప్రతినెలా 30వ తేదీన తన కళ్ళకు గంతలు కట్టుకొని ఆ మహనీయునికి గాంధీదేశం ట్రస్ట్ వ్యవస్థాపకులు గాంధీ నాగరాజన్ నివాళులు అర్పించడం జరుగుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం భవానీపురం ఊర్మిళనగర్‌లోని గాంధీ దేశం ట్రస్టు కార్యాలయంలో గాంధీ నాగరాజన్ పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యనిషేధాన్ని అమలుచేయాలని, తద్వారా ఆడపడుచులకు తగిన రక్షణ కల్పించాలన్నారు. ఆడపడుచులు మంగళ సూత్రాలను తెంచేస్తున్న మద్యం మహమ్మారిని వెంటనే నిషేధించాలని డిమాండ్ చేసారు. మహిళలకు రక్షణలేని స్వాతంత్ర్యం స్వాతంత్ర్యమే కాదని అన్నారు. మహిళలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని ఆయన కోరారు. మత సామరస్యాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వుందని ఆయన అన్నారు. అనంతరం విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ వద్ద వున్న మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి గాంధీ నాగరాజన్ నిరాహారదీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఎపి అధ్యక్షురాలు బంగారు భారతి, ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి పచ్చకర్పూరం యొక్క మహిమ!

**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**



కలియుగ వైకుంఠం శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతి నిత్యం పూజారులు పచ్చకర్పూర తిలకాన్ని పెడుతుంటారు. ఈ పచ్చ కర్పూరాన్ని కుంకుమలో కలిపి నుదుటన ధరిస్తే సాక్షాత్తు వెంకన్న స్వామి అనుగ్రహం లభిస్తుంది. ఇంకా స్వామివారి ప్రసాదమైన పచ్చకర్పూరాన్ని పాలల్లో వేసుకుని తాగితే స్వామివారి ప్రసాదం సేవించినంత ఫలితం ఉంటుంది. అలాగే వెంకన్న పచ్చకర్పూరాన్ని కుంకుమపువ్వు రెంటినీ కలిపి డబ్బుల డబ్బాలో పెట్టుకుంటే ధనలాభం కలుగుతుంది. వ్యాపారాలు ప్రతిరోజూ స్వామివారి పచ్చకర్పూర కుంకుమను నుదుటికి పెట్టుకుంటే వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. ఇంకా స్వామివారి పచ్చకర్పూరంతో హోమం చేస్తే అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయి. స్వామివారి పచ్చకర్పూరాన్ని నీటిలో కలిపి ముక్కు, ఎద, నుదుటికి రాసుకుంటే తలనొప్పి, జలుబు నయమైపోతాయి. స్వామివారి పచ్చకర్పూరాన్ని కొబ్బరినూనెలో కలిపి తలకు పెట్టుకుంటే జుట్టు సుగంధమయం అవుతుంది. అలాగే స్వామివారి పచ్చకర్పూరాన్ని తీపి పదార్థాలతో కలిపి దేవునికి నైవేద్యంగా పెట్టి దానం చేస్తే ఆ యింట శుభకార్యాలు త్వరగా జరుగుతాయి. స్వామివారి పచ్చకర్పూరాన్ని దేవాలయానికి దానం చేస్తే రాజసన్మానం, సంఘంలో గౌరవమర్యాదలు లభిస్తాయి. స్వామివారి పచ్చకర్పూరం, పాలతో మంగళవారం సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకం చేసి ఆ పాలను తాగుతూ ఉంటే అన్ని రకాల గర్భదోషాలు నివృత్తి కలిగి సంతానం లేని వారికి సంతానం యోగం కలుగుతుంది.

# ఘనంగా డా.వై.ఎస్సార్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం 26వ స్నాతకోత్సవం

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు కృషి చేస్తోందని రాష్ట్ర గవర్నర్, డా.వై.ఎస్సార్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయ ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ తెలిపారు. మంగళవారం విజయవాడలోని "ది వెన్యూ కన్వెన్షన్ సెంటర్" లో డా.వై.ఎస్సార్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం 26వ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విశిష్ట అతిథిగా విచ్చేసిన రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ అండర్ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో వివిధ కోర్సుల్లో ప్రతిభ కనబర్చిన 60 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాతో పాటు మెడల్స్ మరియు బహుమతులు ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. ప్రపంచంతో పోటీ పడేలా విద్యార్థులను తీర్చిదిద్దిన అధ్యాపకుల కృషిని ప్రశంసించారు. డాక్టర్ ఆఫ్ సైన్స్(హానరీస్ కాసా) లో డా.వై.ఎస్సార్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ స్వీకరించిన బెంగుళూరులోని నిమ్హాన్స్ (నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ అండ్ న్యూరో సైన్సెస్) సైకియాట్రీ సీనియర్ ప్రొఫెసర్, డైరెక్టర్ డా. ప్రతిమా మూర్తిని గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు.

అనంతరం గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ వైద్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో వైద్యరంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని, నిరుపేదలకు ఉపయోగపడేలా సేవాభావంతో వైద్యసేవలు అందించాలని సూచించారు. వైద్య విద్యను అభ్యసిస్తున్నందుకు గర్వపడాలని, భవిష్యత్‌లో కఠోర శ్రమ, పట్టుదల, నిజాయితీతో పనిచేయాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చే రోగికి చికిత్స అందించడమే కాదు రోగి కళ్లలో ఆనందం నింపి క్షేమంగా ఇంటికి పంపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద పీట వేసిందన్నారు. ప్రస్తుత కాలంలో వైద్య సేవలే కాదు వైద్య విద్యను కూడా అందరికీ చేరువ చేసిందన్నారు. వైద్య రంగంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు సత్ఫలితాలిస్తున్నాయన్నారు. నాడు నేడు ద్వారా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆధునికీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ క్రింద చికిత్స వ్యయ పరిమితిని రూ.25 లక్షలకు పెంచడంతోపాటు 3,257 వైద్య ప్రక్రియలతో సహా అన్ని రకాల క్యాన్సర్ వ్యాధులకు ఎలాంటి వ్యయ పరిమితి లేకుండా ఉచితంగా చికిత్స అందించడం శుభ పరిణామమన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 53,126 మంది వైద్య సిబ్బందిని నియమించిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న 11 మెడికల్ కాలేజీలకు అదనంగా 17 కొత్త మెడికల్ కాలేజీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఇప్పటికే 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభించి తరగతులు కూడా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో ప్రజల ముంగిటకే వైద్య సేవలు అందిస్తోన్న ప్రభుత్వం అదనంగా 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, 1,142 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 177 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, 53 ఏరియా ఆస్పత్రులు, 12 జిల్లా ఆస్పత్రులు, 11 టీచింగ్ హాస్పిటల్స్, 15 స్పెషాలిటీ హాస్పిటల్స్, 542 అర్బన్ పీహెచ్ సీలతో రోగుల ఆరోగ్యానికి భద్రత, భరోసా కల్పిస్తోందన్నారు. డా.వైఎస్సార్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ అండ్ సైన్సెస్ పరిధిలోని 439 కళాశాలల్లో మెడికల్, డెంటల్, ఆయుర్వేదం, హోమియోపతి, యునాని, నేచురోపతి, యోగా, నర్సింగ్, ఫిజియోథెరపీ, ఇతర అనుబంధ పారామెడికల్, ఆరోగ్య విజ్ఞాన కోర్సులను అభ్యసిస్తున్న వేలాది మంది విద్యార్థులు భవిష్యత్‌లో ప్రజలకు వైద్యసేవలు అందించాలని సూచించారు. బెంగుళూరులోని నిమ్హాన్స్ (నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ అండ్ న్యూరో సైన్సెస్) సైకియాట్రీ సీనియర్ ప్రొఫెసర్, డైరెక్టర్ డా. ప్రతిమా మూర్తి డాక్టర్ ఆఫ్ సైన్స్(హానరీస్ కాసా)లో గౌరవ డాక్టరేట్ స్వీకరించిన అనంతరం స్నాతకోత్సవ ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ అందించినందుకు గవర్నర్‌కు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, పాలక




వర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె సూచించారు. ఏ రంగంలో అయినా నిరంతర జ్ఞానాన్వేషణ అవసరం అన్నారు. ప్రతి రోజూ నిత్యవిద్యార్థిగా ఉండాలని సూచించారు. డాక్టరేట్ లభించడం సంతోషకరమన్నారు. డా.వై.ఎస్సార్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డా.కోరుకొండ బాబ్జి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో చేపట్టిన సంస్కరణలు అభినందనీయ మన్నారు. యూనివర్సిటీకి సంబంధించిన ప్రతి సర్టిఫికెట్ ను విద్యార్థులకు ఆన్‌లైన్‌లో అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డా.వై.ఎస్సార్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డా.కోరుకొండ బాబ్జి, రిజిస్ట్రార్ డా.వేమిరెడ్డి రాధికారెడ్డి, అకడమిక్ జాయింట్ రిజిస్ట్రార్ అజయ, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సుమిత శంకర్, జాయింట్ రిజిస్ట్రార్(ఎగ్జామినేషన్స్) పి. ప్రవీణ్ కుమార్, యూనివర్సిటీ పాలక వర్గ సభ్యులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KONDURI SRINIVASARAO, Printed at M/s Arunodaya Note Book Manufacturers Pvt Ltd, D.NO: 33-5-9 Papaiah Street, Seetharampuram, VIJAYAWADA, Krishna District , Andhra Pradesh and Published From H.No: 24-9/1-148, Ramanagar, Ramakoti Maidanam, Bavajipeta 1st Line cross, VIJAYAWADA Krishna District Andhra Pradesh. Editor Konduri Srinivasarao, RNI Title APTEL/2021/80559, Phone :9948877444, Email Id: konduri9999@gmail.com